కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్
మల్లంపేట, హైదరాబాద్

పత్రికా ప్రకటన | హైదరాబాద్ | 31 అక్టోబర్ 2026

శేరిలింగంపల్లిలోని 17 ప్రభుత్వ పాఠశాలల్లో 8,771 మంది విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

నవంబర్ 2 నుంచి ‘ప్రభుత్వ బడి బిడ్డలకు ప్రేమతో’ కార్యక్రమం ప్రారంభం

హైదరాబాద్, అక్టోబర్ 31: కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి మండలంలోని 17 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 8,771 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ‘ప్రభుత్వ బడి బిడ్డలకు ప్రేమతో’ పేరుతో చేపట్టిన ఈ కార్యక్రమం నవంబర్ 2, సోమవారం నుంచి ప్రారంభం కానుంది.

ట్రస్ట్ చైర్మన్ శ్రీ నరేంద్ర కుమార్ కామరాజు (NKK) గారి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా తొలి రెండు రోజుల్లో నాలుగు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన 1,483 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయనున్నారు.

తొలి దశ పంపిణీ వివరాలు

తేదీ, సమయం	పాఠశాల	విద్యార్థులు
02 నవంబర్ (సోమవారం), ఉ. 11:00	నానక్‌రామ్‌గూడ	324
02 నవంబర్ (సోమవారం), మ. 2:00	గౌలిదొడ్డి	571
03 నవంబర్ (మంగళవారం), ఉ. 11:00	మదీనాగూడ	265
03 నవంబర్ (మంగళవారం), మ. 2:00	గోపన్‌పల్లి తండా	323
మొత్తం	**4 పాఠశాలలు**	**1,483**

అన్నీ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలు.

మిగిలిన 13 పాఠశాలల్లోని 7,288 మంది విద్యార్థులకు కూడా తదుపరి దశల్లో క్రీడా దుస్తులు అందించనున్నారు. ఆయా పాఠశాలల పంపిణీ తేదీలను త్వరలో వెల్లడిస్తారు.

ట్రస్ట్ చైర్మన్ శ్రీ నరేంద్ర కుమార్ కామరాజు గారు స్వయంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నారు. హైదరాబాద్‌లోని నయాబజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి, జేఎన్‌టీయూ హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. అనంతరం ప్రణీత్ గ్రూప్‌ను స్థాపించి, ప్రస్తుతం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు.

తన విద్యాభ్యాసానికి పునాది వేసిన ప్రభుత్వ పాఠశాలలకు తిరిగి చేయూతనివ్వాలనే సంకల్పంతో, గత ఐదేళ్లుగా ట్రస్ట్ ద్వారా హైదరాబాద్‌లోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు క్రీడా దుస్తులు, స్కూల్ బ్యాగులు, బూట్లు, సాక్సులు వంటి అవసరమైన వస్తువులను అందిస్తున్నారు.

> **“ప్రభుత్వ బడిలో చదివే పిల్లలు ఎవరికీ తీసిపోరు. ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసంతో చదువుకుంటూ, క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే మా ఆకాంక్ష”** అని శ్రీ నరేంద్ర కుమార్ కామరాజు గారు పేర్కొన్నారు.

మీడియా సంప్రదింపులకు: నరసింహ శాస్త్రి | +91 99853 03333
కామరాజు అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్
మల్లంపేట, హైదరాబాద్

KAMARAJU ANNAPURNAMMA CHARITABLE TRUST

Mallampet, Hyderabad

PRESS RELEASE | HYDERABAD | 31 OCTOBER 2026

Sports Uniforms for 8,771 Students Across 17 Government Schools in Serilingampally

‘Prabhutva Badi Biddalaku Prematho’ initiative begins on 2 November; 1,483 students to benefit in the first two days

Hyderabad, 31 October 2026: Kamaraju Annapurnamma Charitable Trust will launch its phased distribution of sports uniforms for 8,771 students across 17 government schools in Serilingampally mandal on Monday, 2 November 2026, under its initiative **‘Prabhutva Badi Biddalaku Prematho’ (With Love, to the Children of Our Government Schools).**

The initiative, led by the Trust's Chairman, Shri Narendra Kumar Kamaraju (NKK), will initially cover 1,483 students across four government upper primary schools on 2 and 3 November.

First-phase distribution schedule

Date & Time	School Location	Students
Mon, 2 Nov, 11:00 AM	Nanakramguda	324
Mon, 2 Nov, 2:00 PM	Goulidoddi	571
Tue, 3 Nov, 11:00 AM	Madinaguda	265
Tue, 3 Nov, 2:00 PM	Gopanpally Thanda	323
Total	**4 schools**	**1,483**

All four are government upper primary schools.

The remaining 7,288 students across 13 schools will receive their uniforms in subsequent phases. The distribution schedule for these schools will be announced shortly.

A government school alumnus himself, Shri Narendra Kumar Kamaraju studied at Government High School, Nayabazar, before completing his engineering at JNTU Hyderabad. He subsequently founded Praneeth Group, where he currently serves as Managing Director.

Driven by his commitment to giving back to the government school system that shaped his early education, he has supported thousands of students across Hyderabad through the Trust over the past five years, providing sports uniforms, school bags, shoes and socks.

> **“Children studying in government schools are second to none. We want every child to study with confidence, excel in sports and have the opportunity to achieve their full potential,”** said Shri Narendra Kumar Kamaraju.

Media Contact: Narasimha Shastry | +91 99853 03333

Kamaraju Annapurnamma Charitable Trust

Mallampet, Hyderabad